---

చూచి మోహించకుందురా సురలైన నరులైన

ప: చూచి మోహించకుందురా సురలైన నరులైన తాచి నీవు ముందర బ్రత్యక్షమైనను

చ: భాగీరథి పుట్టిన పాదపద్మములు భోగపు మరుని జన్మభూమి నీ తొడలు

యోగపు నవ బ్రహ్మలుండిన నీ నాభి సాగరకన్యక లక్ష్మి సతమైన వురము

చ: అందరి రక్షించేటిభయ హస్తము కంద నసురల జంపేగద హస్తము

సందడి లోకముల యాజ్ఞచక్ర హస్తము చెంది ధ్రువు నుతియించజేయు శంఖ హస్తము

చ: సకల వేదములుండే చక్కని నీ మోము వొకటై తులసిదేవి వుండేటి శిరసు

ప్రకటపు మహిమల బాయని నీ రూపము వెకలి శ్రీవేంకట విభుడ నీభావము

www.telugulyrics.org



Contributed By: Somayajulu Sistla